తెలుగు నాటకం వెలగాలి

27న ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా.

ప్రపంచమే ఒక నాటక రంగం అన్న మాట, 'కావ్యేషు నాటక రమ్యం' సూక్తి ప్రపంచ రంగస్థల దినోత్సవం విశిష్టతను జమిలిగా చెబుతాయి. మార్చి 27 ప్రపంచ రంగస్థల దినోత్సవం. 134 దేశాల్లో సంబరంగా జరుపుకునే ఈ వరల్డ్ థియేటర్ డే పండగ ప్రతి ఏటా కొత్త స్ఫూర్తిని అందిస్తోంది. మన దేశంలో ప్రత్యేకించి మన రాష్ట్రంలో మాత్రం మొక్కుబడి దినంగా, కొద్దిమంది పండగగా మారడం నాటకరంగ దుస్థితికి నిదర్శనం.

క్రీస్తుపూర్వం నాలుగో శతాబ్దం నాటి నుంచి వెలుగుతున్న విశ్వ నాటక చరిత్రలో అంతులేని పుటలు కొత్త అధ్యాయాలుగా చేరిపోతున్నాయి. ఒకరి జాడ మరొకరికి తెలియని 2500 ఏళ్లకు ముందే సారూప్యం ఉన్న నాటకాలు వేదికలపైకి వచ్చాయి. పాశ్చాత్య దేశాల్లో మహాద్భుతంగా చెప్పుకునే నాటక ప్రదర్శనలకు మించి మన దేశంలో సంస్కృత నాటకాలు జేజేలు అందుకున్నాయి. గ్రీకు దేశంలో పేరెన్నికగన్న అలనాటి 'ది పెర్సియన్స్' నుంచి మన కాళిదాసు రచన... అభిజ్ఞాన శాకుంతలం వరకు రంగస్థలానికి కొత్తవన్నెలద్దాయి. ఇలాంటి వెన్నో నాటకాలు రంగస్థలంపై జిగేల్‌మన్నాయి. కానీ అదంతా గతవైభవంగా మారిపోయింది. భారతీయ రంగస్థలం... మరీ ముఖ్యంగా తెలుగు నాటకరంగం నానాటికీ తీసికట్టుగా మారడం కళాభిమానులకు ఆవేదన కలిగిస్తున్న అంశం. ఎప్పటికప్పుడు రాబోయే రోజులపై ఆశల చూపులు, మాటలు తప్ప చేతలు లేని చేతులు కలపని పెద్దలు రంగస్థల కళని వెల తెల చేస్తున్నారు.

కళాకారుల ఐక్యతా గళం

ప్రాచీన కాలం నుంచి అత్యాధునిక వీడియోల యుగంలో కూడా నాటకం కోసం ఎంతో మక్కువతో ముందుకొచ్చేవారు కోటానుకోట్లుగా ఉన్నారు. ప్రపంచంలోని నాటక కళాకారులు ప్రయోక్తలు కలిసి 1961 మార్చి 27న తొట్ట తొలి రంగస్థల దినోత్సవం ఖరారు చేశారు. హెల్సింకి, వియన్నాలలో మొదలై ఫ్రాన్స్ కేంద్రంగా ఈ కళాకారుల ఐక్యతా రాగం ప్రపంచం అంతా విస్తరించింది. ఐక్యరాజ్య సమితి, యునెస్కోలు ఈ దినోత్సవానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. అన్ని దేశాలలో జరుగుతున్న నాటకాలు ప్రదర్శనలు ప్రక్రియల ప్రమాణాలపై పరిశీలకులు, నాటక ప్రియులు వచ్చి సమీక్షించుకోవటంతో పండగ వైభవం మొదలవుతుంది. అందరి ఆలోచనలు, అనుభూతులు, అనుభవాలు ముచ్చటించుకోవటంతో ప్రపంచ నాటకం మరింతగా పదునెక్కి ప్రేక్షకుల మనసుల్లో నిలిచేలా కృషి చేద్దామని తీర్మానిస్తారు. ఏటా నాటకరంగంలో నిష్ణాతులైన ఒకరిని ఎంచుకొని సమన్వయకర్తగా వ్యవహరించేలా చేస్తారు. ప్రముఖుల మాటగా వారి మనోగత సారాన్ని ఆ ఏడాది సందేశంగా రంగస్థల ప్రపంచానికి అందిస్తారు. 1962 నుంచి కొనసాగుతున్న ఈ సందేశ పరంపరలో 2002లో మాత్రమే మన దేశ ప్రతినిధికి అవకాశం దక్కింది. కన్నడిగుడైన జాతీయస్థాయి కళాకారుడు గిరీష్ కర్నాడ్ సందేశం అందరి మన్ననలు అందుకొంది. ఈ ఏడాదికి గాను బ్రిటీష్ నటి డేమ్ జూడి డెంచ్ సందేశం ఇచ్చారు. షేక్స్‌పియర్ నాటకాలతో ప్రపంచ ప్రసిద్ధమైన కంపెనీలలో ఆవిడ కథానాయిక. 63 ఏళ్లకు పైగా నాటకాల అనుభవం గల 76 ఏళ్ల ఆ నాటక విదుషీమణి చెప్పి మాటలు అందరి ఆమోద ఆదరాలు పొందుతున్నాయి.

> మన కళారూపాలు, ప్రదర్శన కళల్లోని సారం అంతా సమగ్రంగా చూపించగలిగే దృశ్య రూపం నాటకం. రంగస్థల ప్రాంగణంలోనే మనం గలగల నవ్వుతాం...వల వలా ఏడుస్తాం. నవనవోన్మేషణమైన ఆలోచనలు, తీర్మానాలకు అంకురార్పణ జరిగేదక్కడే. నాటకం మొత్తం సమష్టి సమహార కళారూపం. నాటకం నిత్యం జనరంజక ప్రదర్శనలతో వికసించాలి.
>
> **-బ్రిటీష్ నటి డేమ్ జూడి డెంచ్**

తెలుగు నాటకం.. దినదినగండం

మహాద్భుతమైన ప్రక్రియలన్నింటిని ఒడిసి పట్టుకున్న అంతర్జాతీయ వేదికలపై చూపు కూడా సారించని తెలుగు నాటకాలు దినదినగండంగా సాగుతున్నాయి. ప్రపంచ రంగస్థల దినోత్సవం అంత సంబరంగా మన తెలుగు నాటక దినోత్సవం జరుపుకుందామన్న వారి వినతిని రాష్ట్ర ప్రభుత్వం మన్నించింది. పెద్ద గొంతులతో నినాదాలు చేసిన వారు, ఊరేగింపులు, సదస్సులు నిర్వహించిన వారు ఒక్కసారి ఎగిసిస్తబ్దుగా ఉండిపోయారు. ప్రపంచంలో జరిగే వేడుకలు ప్రదర్శనల తరహాలో మనం కూడా కృషి చేద్దామన్న బాసల్ని అందరూ మరచిపోతున్నారు. పాతతరం గొప్పలు కథలు, నాటక విజయాల్ని ఒన్స్‌మోర్‌గా చెప్పుకుంటూ మురిసిపోతున్నారు. ఈ ఏడాది మన కేంద్ర ప్రభుత్వ పురస్కారాల్లో నాటక రంగం విశేషమైన ప్రాధాన్యత పెంచుకొంది. వారిలో తెలుగుదనం చాటి చెప్పలేని మన పెద్దలు, ప్రభుత్వ శాఖలతో తెలుగుతేజం మొత్తం తెల్లబోయింది. ఈ ఏడాది 'పద్మ' పురస్కారాలు, కేంద్ర సంగీత నాటక అకాడమీ వారి 'రత్న' పురస్కారాలు పొందిన వారి కృషి, సృజన పాటవం మన వాళ్ల ముఖాలు చిన్నబోయేలా చేస్తున్నాయి. శ్రీరామ్‌లాగూ, కమలేష్‌దత్ త్రిపాఠి, వాయల వాసుదేవన్ పిళ్ళై, శంకర నారాయణ నవ్రే, సుధాశివపురి(దిశాంతర్), జాయ్ మైకేల్, దినేష్ ఠాగూర్, కమల్ ఆరోరా(మేకప్), కులదీప్ సింగ్ (సంగీతం-ఇష్టా), మొయినుల్ హక్‌ల వంటి వారు నాటక కళకు తమ ప్రక్రియలతో వన్నె తెచ్చారు. అంతర్జాతీయ ప్రశస్తి ఉన్న ఇబ్రహీం అల్కాజి, జోహ్రా సేగల్, మల్లికా సారాభాయ్, అంధుడైనా మహ ప్రతిభాశాలి పుట్టరాజ్ గువాయ్, గుల్ బర్దన్, నిమాయ్ ఘోష్(ఫోటో) జానపద గీతాలతో వాసికెక్కిన రాంచి యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ రామ్ దయాల్ ముండా, అస్సామీ నాటక రచయిత అరుణ్ శర్మల వంటి ఎందరో మహనీయులు నాటక రంగానికి చిరకీర్తి తెచ్చేందుకు అహరహం కృషి చేస్తునే ఉన్నారు. రంగస్థల వికాసం విషయంలో ఉత్తరాదిన జరుగుతున్న కృషితో పోలిస్తే మన తెలుగునేలపై జరుగుతున్న కృషి నామమాత్రంగా మిగులుతున్నది. పాత తరం పెద్దలలో కొద్దిమంది స్థానం నరసింహారావు, ఎఆర్ కృష్ణ వంటి వారు మాత్రం తెలుగు నాటకానికి చిరకీర్తి మన నాటకాల గగనంలో పద్మతారలుగా ఉన్నారు. మహత్తర చరిత్ర ఘన కీర్తి గల తెలుగు రంగస్థలంలో ప్రపంచ స్థాయి అవగాహన సమాచారం ఆకళింపు చేసుకోగల సమర్థత కలవారు ఒక చేతి వ్వేళ్ల లెక్కకన్న తక్కువై పోయారు. ఈ స్థితి నుంచి తెలుగు నాటక రంగం జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా వికసించాలి. అందుకోసం ప్రతి ఒక్క కళాకారుడు, ప్రభుత్వ సంస్థలు కృషి చేయాలి. అదే రంగస్థలానికి నిజమైన నీరాజనం.

● జి.ఎల్.ఎన్. మూర్తి

ఉదయం

05.30	నివేదన
06.00	ఏబీఎన్ ఫస్ట్ బులెటిన్
06.30	టెలీమార్ట్-హనుమాన్ కవచ్
07.00	ఏబీఎన్ న్యూస్
07.20	ఇండోనేపాల్ రుద్రాక్ష
07.30	అదృష్టజాతకం
08.00	ఏబీఎన్ ఆంధ్రప్రదేశ్
08.30	ఏబీఎన్ ఇండెక్స్
09.00	ఏబీఎన్ న్యూస్
09.30	టీవీ 24షాప్
10.00	ఏబీఎన్ న్యూస్
10.30	పాప్‌కార్న్
11.00	ఏబీఎన్ న్యూస్
11.30	ట్రావెలోకం

మధ్యాహ్నం

12.00	ఏబీఎన్ న్యూస్
12.45	టెలీమార్ట్-హనుమాన్ కవచ్
01.00	ఏబీఎన్ ఆంధ్రప్రదేశ్
01.30	కిచెన్65
02.00	ఏబీఎన్ న్యూస్
02.30	స్వీట్ హోమ్/'ఉత్త'మ పురుష
03.00	ఏబీఎన్ న్యూస్
03.10	స్వీట్ హోమ్- ఏబీఎన్ క్లినిక్
	స్వీట్ హోమ్- షాపర్స్‌గైడ్



సాయంత్రం

04.00	ఏబీఎన్ న్యూస్
04.30	టీవీ 24షాప్
05.00	ఏబీఎన్ న్యూస్
05.30	దిక్సూచి(లైవ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం)
06.00	ఏబీఎన్ ఆంధ్రప్రదేశ్
06.30	మైదాన్

రాత్రి

07.00	ఏబీఎన్ న్యూస్‌రూమ్
10.00	పాప్‌కార్న్
10.30	లైఫ్‌స్టైల్
11.00	ఏబీఎన్ న్యూస్
11.30	టీవీ 24షాప్

అర్ధరాత్రి

12.00	ఏబీఎన్ న్యూస్
12.30	దిక్సూచి
01.00	ఏబీఎన్ న్యూస్
01.30	కిచెన్65
02.00	ఏబీఎన్ న్యూస్
02.30	పాప్‌కార్న్
03.00	ఏబీఎన్ న్యూస్
03.30	లైఫ్‌స్టైల్
04.00	ఏబీఎన్ న్యూస్
04.30	'ఉత్త'మ పురుష
05.00	ఏబీఎన్ న్యూస్

దర్శకుడు ఎన్.శంకర్ ప్రతిభాన్వేషణ
తెలంగాణ ఉద్యమ నేపథ్యంతో చిత్రం

గత కొంతకాలంగా జరుగుతున్న తెలంగాణ ఉద్యమ నేపథ్యంతో, అందర్నీ ఆకట్టుకునే అంశాలతో ఒక చిత్రాన్ని స్వీయ దర్శకత్వంలో నిర్మించడానికి దర్శకుడు ఎన్.శంకర్ సన్నాహాలు చేస్తున్నారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఈ చిత్రానికి సంబంధించిన వివరాలను తెలియజేస్తూ, 'వర్తమానంలో జరుగుతున్న తెలంగాణ ఉద్యమంతోపాటు, చరిత్రలో జరిగిన తెలంగాణ ఉద్యమ నేపథ్యం కూడా ఈ చిత్రంలో ఉంటుంది. తెలంగాణ ఉద్యమ నేపథ్యంతో రూపొందించే చిత్రమైనప్పటికీ అన్ని ప్రాంతాల వారూ ఈ చిత్రానికి పనిచేస్తారు. నేటి తెలంగాణ ఉద్యమంలో కీలక బాధ్యతలను నిర్వర్తిస్తున్న నాయకులను పోలిన పాత్రలు కూడా ఈ చిత్రంలో ఉంటాయి. యూనివర్సల్ అంశాలతో రూపొందే ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నాం. మే నెలలో ఈ చిత్రం షూటింగ్ ప్రారంభమవుతుంది. ప్రజాకవులు, కళాకారుల సేవలు వినియోగించుకుంటాం. ఇది తెలంగాణ ఉద్యమాన్ని ప్రతిఫలించే చిత్రమే తప్ప ఎవరి మనోభావాలనూ అగౌరవపరిచే చిత్రం కాదు. గతంలో నేను రూపొందించిన చిత్రాలన్నీ సామాజిక అంశాలకు కమర్షియల్ విలువలను జోడించి రూపొందించినవే, ఈ చిత్రమూ వాటి సరసన నిలిచే చిత్రమే అవుతుంది. హీరో, హీరోయిన్, హీరో తల్లి పాత్రలు ప్రధాన పాత్రలుగా ఉండే ఈ సినిమాలో మొత్తం 64 కేరెక్టర్లుంటాయి. ఈ పాత్రలన్నిటినీ కొత్తవారి చేత ధరింపజేయాలని అనుకుంటున్నాను. దీనికోసం ఒక ఛానెల్ సహకారంతో ఆడిషన్ జరుపనున్నాను. ఒక కమిటీ మా చిత్రంలో నటించే నటీనటులను ఎంపిక చేస్తుంది' అన్నారు.

జమున, విజయనిర్మలకు
బి.సరోజాదేవి అభినందనలు

కృష్ణ, జమున, బి.సరోజాదేవి, విజయనిర్మల, నరేష్

ఎన్.టి.ఆర్. జాతీయ అవార్డు గ్రహీత జమునకు, రఘుపతి వెంకయ్య అవార్డు గ్రహీత విజయనిర్మలకు సీనియర్ హీరోయిన్ బి.సరోజాదేవి అభినందనలు తెలిపారు. ఇందుకోసం ప్రత్యేకంగా బెంగుళూరు నుంచి వచ్చిన సరోజాదేవి వారిద్దరిని కలిసి అభినందించిన అనంతరం మాట్లాడుతూ ''మహానటులు ఎన్.టి.ఆర్. అంటే నాకు ఎంతో గౌరవం. ఆయన పేరుమీద రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జాతీయ అవార్డును మా జమున అందుకోవడం ఆనందంగా ఉంది. జమున, నేను తరచుగా కలుస్తుంటాం. తనకి ఎన్.టి.ఆర్. అవార్డ్ వచ్చినందుకు అభినందించాలని ఇక్కడకు వచ్చాను. అలాగే నేను, విజయనిర్మల కొన్ని సినిమాల్లో నటించాం. దర్శకురాలిగా ఆమె గిన్నీస్ బుక్ రికార్డ్ సాధించడం గ్రేట్. విజయనిర్మలకు రఘుపతి వెంకయ్య అవార్డు రావడం సంతోషంగా ఉంది. ఆమె దర్శకత్వంలో నటించాలని ఉంది. కృష్ణగారు, విజయనిర్మల,జమున, నేను, నరేష్ 'పండంటి కాపురం' చిత్రంలో నటించాం. ఇప్పుడు అందరం కలిస్తే ఆ రోజులు గుర్తుకు వస్తున్నాయి' అన్నారు.

ఈ సందర్భంగా సరోజాదేవికి శాలువా కప్పి, పట్టుచీరలతో సత్కరించారు జమున, విజయనిర్మల. తోటి తారలను అభినందించడానికి సరోజాదేవి ప్రత్యేకంగా రావడం ఆనందంగా ఉందని హీరో కృష్ణ అన్నారు.

'శుభోదయం' ప్రారంభం

శ్రీనివాస్, షఫాలి శర్మ జంటగా సంభవామి దర్శకత్వంలో శ్రీ సూర్యనారాయణ క్రియేషన్స్ పతాకంపై కుప్పిలి శ్రీనివాస్ నిర్మిస్తున్న 'శుభోదయం' చిత్రం షూటింగ్ గురువారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. నాయకా నాయికలు, అపర్ణపై చిత్రీకరించిన ముహూర్త సన్నివేశానికి దర్శకుల సంఘం అధ్యక్షుడు సాగర్ క్లాప్ ఇవ్వగా, సుఖేష్ కెమెరా స్విచాన్ చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ, వైవిధ్యమైన ప్రేమకథతో రూపొందిస్తున్న చిత్రమిదని చెప్పారు. దర్శకుడు, కథానాయకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ, 'ఈ చిత్రానికి నేను కథని కూడా అందించాను. ఈ చిత్రం తొలి షెడ్యూలు సోమవారం నుంచి శ్రీకాకుళంలో ప్రారంభమవుతుంది' అన్నారు. ఈ చిత్రంలో నటించడం పట్ల షఫాలి శర్మ, అపర్ణ సంతోషాన్ని వ్యక్తం చేశారు. పలువురు ప్రముఖ తారాగణం నటించే ఈ చిత్రానికి మాటలు: ఆర్.ఫణీంద్ర, పాటలు: తైదల బాపు, జె.ఎ.సుందర్, సంగీతం: సింధు, కెమెరా: వెంకి డి.రాజు, ఎడిటింగ్: మేనగ శ్రీను.

అపర్ణ, శ్రీనివాస్, షఫాలి శర్మ

ఆంధ్రజ్యోతి
చిత్రజ్యోతి
శుక్రవారం 26 మార్చి 2010